**Media Release**
**Dt:25.01.2025**

**'Metro Rail' to be key to Hyderabad's development as a world-class city**

**Expansion works are in full swing in Old City**

**Compensation already paid to 170 people**

**-Metro MD Mr. NVS Reddy**

In line with Chief Minister Mr A. Revanth Reddy's resolve to make Hyderabad compete with leading cities of the world, Hyderabad Airport Metro Limited MD Mr NVS Reddy said that the metro rail is being expanded in all directions in Hyderabad. He revealed that plans are being prepared to expand the Metro, which started with an initial stretch of 69 kilometers, to more than 200 kilometers. Mr NVS Reddy along with L&T Metro Rail MD Mr. KVB Reddy, flagged off the electric two-wheelers and cabs introduced as part of 'First-Last Mile Connectivity' by EVZIP.

Speaking on the occasion, Mr NVS Reddy said that till now 9 companies including EV Zip are providing their services under 'First and Last Mile Connectivity'. He said that out of the approximately 5 lakh people who travel in the Metro Rail daily, 1.25 lakh people are being transported to their destinations by these companies' vehicles. Out of these, for the first time, they have introduced two-wheeler electric vehicles specially driven by women under the name 'EV Zip Esha', he said. Around 100 of these vehicles are being deployed from Parade Grounds and Secunderabad East stations to areas like Malkajgiri, SainikPuri and ECIL. He said that these will be extended to other stations and areas soon.

Mr NVS Reddy stated that the Metro Rail is being expanded in line with the vision of CM Mr Reventh Reddy to develop Hyderabad on par with global cities. He said that the road expansion work that has already started in the old city from MGBS to Chandrayangutta is in full swing. He announced that a compensation of Rs. 80 crores has been paid to 170 properties out of a total of 1100 affected properties. He further indicated that the ownership documents of the affected properties are being scrutinized

to pay another compensation of Rs. 80 crores in the next few days. He said that the demolition of the affected properties who have paid the compensation is going on at a brisk pace. A total of 270 owners have already voluntarily come forward to give their properties for the construction of the metro rail, he added.

Senior officials of L&T Metro Rail Mr. Murli Varadarajan, Mr. Rishi Verma, MD of Keolis Metro Mr. S.C. Mishra, Founders of EVZip, Mr. Sridhar Sivalenka, Mr. Seetharam Cherukupally and others participated in the program.

<<>>

HYDERABAD METRO RAIL LIMITED
( A Government of Telangana Enterprise )

**పత్రికా ప్రకటన:**
**25.01.2025**

***ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ అభివృద్ధిలో  కీలకం కానున్న 'మెట్రో రైల్ '***

**పాతనగరంలో వడివడిగా విస్తరణ పనులు**

**170 మందికి ఇప్పటికే నష్టపరిహారం చెల్లింపు**

**మెట్రోఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్ ప్రపంచంలోని ప్రముఖ నగరాలతో  పోటీ పడాలన్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సంకల్పానికి అనుగుణంగా హైదరాబాద్ లో మెట్రో రైల్ వ్యవస్థను నలుదిక్కులా విస్తరిస్తున్నట్టు హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లిమిటెడ్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. 69 కిలోమీటర్ల తొలి అడుగుతో ప్రారంభమైన హైదరాబాద్ మెట్రోని దాదాపు 200 కిలోమీటర్లకు పైగా విస్తరించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈవీ జిప్ సంస్థ హైదరాబాద్ లో 'మొదటి - చివరి మైల్ కనెక్టివిటీ' లో భాగంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, క్యాబ్ లను ఎల్ ఎండ్ టీ ఎండీ శ్రీ కేవీబీ రెడ్డి తో కలిసి శ్రీ ఎన్వీఎస్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ ఈవీ జిప్ తో సహా ఇప్పటి వరకు 9 సంస్థలు 'మొదటి - చివరి మైల్ కనెక్టివిటీ' కింద తమ సేవలు అందిస్తున్నాయని చెప్పారు. రోజూ మెట్రో రైల్ లో ప్రయాణం చేస్తున్న సుమారు 5 లక్షల మందిలో 1.25 లక్షల మందిని ఈ సంస్థల వాహనాలు వారి వారి గమ్యాలకు చేరుస్తున్నాయని తెలిపారు. వీటిలో మహిళా ప్రయాణీకుల కోసం కూడా ప్రత్యేకంగా మహిళలే నడిపే ద్విచక్ర ఎలెక్ట్రిక్ వాహనాలను ఇప్పుడు తొలిసారిగా 'ఈవీ జిప్ ఈషా' పేరున వారు ప్రవేశపెట్టడం జరిగిందని మెట్రో ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. ఈ వాహనాలను వందకు పైగా పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్ ఈస్ట్ స్టేషన్ల నుండి మల్కాజ్ గిరి, సైనిక్ పురి, ఈసీఐఎల్ వంటి ప్రాంతాలకు ఎక్కువగా నాడుపుచున్నారు. వీటిని త్వరలోనే ఇతర స్టేషన్లకు, ప్రాంతాలకు విస్తరిస్తారని ఆయన తెలిపారు.

హైదరాబాద్ ని ప్రపంచ నగరాలకు దీటుగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దార్శనికతను అందిపుచ్చుకుని మెట్రో రైల్ ని విస్తరిస్తున్నామని ఆయన చెప్పారు. ఇప్పటికే పాత నగరంలో ఎంజిబిఎస్ నుండి చంద్రాయణ్ గుట్ట వరకు ప్రారంభించిన రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. మొత్తం ప్రభావిత 1100 ఆస్తులకు గాను 170 ఆస్తులకు నష్టపరిహారం రు.80 కోట్లు చెల్లించామని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. వచ్చే కొద్ది రోజుల్లో మరో 80 కోట్ల రూపాయల పరిహారం చెల్లించేలా ప్రభావిత ఆస్తుల ఓనర్షిప్ డాక్యుమెంట్ల పరిశీలన జరుగుతోందని ఆయన అన్నారు. పరిహారం చెల్లించిన ప్రభావిత ఆస్తుల కూల్చివేతలు కూడా జోరుగా సాగుతున్నాయని ఆయన తెలిపారు. మొత్తం 270 మంది యజమానులు ఇప్పటికే స్వచ్ఛందంగా తమ ఆస్తులను మెట్రో రైల్ నిర్మాణం కోసం ఇవ్వడానికి ముందుకు వచ్చారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎల్ అండ్ టి మెట్రో రైల్ సీనియర్ అధికారులు శ్రీ మురళి వరదరాజన్, శ్రీ రిషి వర్మ, కియోలిస్ మెట్రో ఎండి శ్రీ ఎస్.సి. మిశ్రా, ఈవి జిప్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ శ్రీధర్ శివలెంక, శ్రీ సీతారాం చెరుకుపల్లి తదితరులు పాల్గొన్నారు.

--0—






HYDERABAD METRO RAIL


Rights of admission reserved
EVZIP®
ride electric


HYDERABAD METRO RAIL
announcement